రైతుకు అండ.. యంత్ర సేవ పథకం

- 28న రెండో విడత ట్రాక్టర్ల పంపిణీ
- 40 శాతం రాయితీతో పనిముట్లు
- ఆర్బీకేల్లో ముమ్మరంగా సీహెచ్‌సీ గ్రూపుల ఏర్పాటు

డివిజన్‌లో సమాచారం ఇలా..

సాగు విస్తీర్ణం	: 1,33,382 హెక్టార్లు
రైతులు	: 31,738
తొలిదశలో	: 98 సీహెచ్‌సీ గ్రూపులు
రెండో దశ	: 129 గ్రూపులు
ట్రాక్టర్ విలువ	: రూ.7 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ
సబ్సిడీ మొత్తం	: 40 శాతం
రైతు వాటా	: 10 శాతం


వైఎస్సార్ యంత్రసేవ పథకం ట్రాక్టర్లు

రాయదుర్గం: అన్నదాతల సాగు అవసరాలను తీర్చి తక్కువ ధరకే వ్యవసాయ ఉపకరణాలను సమకూర్చే వైఎస్సార్ యంత్ర సేవా పథకం రెండో దశ ప్రారంభానికి కసరత్తు మొదలైంది. రైతును రాజును చేయాలని సంకల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా పలు సంస్కరణలను అమల్లోకి తీసుకొచ్చారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నుంచి ధాన్యం కొనుగోలు వరకు ఇంటి ముంగిటే సేవలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం సులభ తర వ్యవసాయానికి శ్రీకారం చుట్టింది. కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఆర్బీకేల్లోనే అందుబాటులోకి తీసుకొచ్చి రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను సమకూర్చారు. రైతు గ్రుపుల ద్వారా సద్వినియోగం చేసేలా కీలక చర్యలు చేపట్టారు.

రెండో విడతలో 129 ట్రాక్టర్లు, ఇతర పనిముట్ల పంపిణీ

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో 227 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మొదటి దశలో 98 కేంద్రాలకు ట్రాక్టర్లు, రొటావేటర్లు, ఇతర పనిముట్లను అందజేశారు. తాజాగా మిగిలిన 129 కేంద్రాల్లో ఈ నెల 28న పంపిణీకి సన్నాహాలు చేపట్టారు. ప్రతి ఆర్బీకే పరిధిలో ఐదుగురు చొప్పున 1,135 మంది సభ్యులు ఏర్పాటై బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఈ పథకం ద్వారా రైతు అవసరాల బట్టి యంత్రాలను సమకూర్చారు. 40 శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు అందించనున్నారు. 10 శాతం రైతు వాటాగా చెల్లిస్తే మిగిలిన 50 శాతం బ్యాంకు రుణసదుపాయం కల్పిస్తోంది.

గ్రూపుల ప్రక్రియ వేగవంతం



ఆర్బీకేల్లో రైతు గ్రూల ప్రక్రియ వేగవంతం చేశాం. మొదటి దశలో 36 ట్రాక్టర్లు అందించగా, రెండో దశలో 88 ట్రాక్టర్లు ఇవ్వనున్నాం. రైతు అవసరాల మేరకే పనిముట్ల ఎంపిక పూర్తిచేశాం. ఈ గొప్ప పథకాన్ని రైతులంతా కలసికట్టుగా సద్వినియోగం చేసుకోవాలి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇలాంటి వినూత్న పథకాలు అమలు కావడం అదృష్టం.

– యల్లప్ప, ఏడీఏ, కళ్యాణదుర్గం

28న యంత్రాలు అందజేస్తాం



ఈ నెల 28న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా వైఎస్సార్ యంత్రసేవ పథకం ప్రారంభం కానుంది. ఆ తర్వాత నియోజకవర్గంలో పంపిణీకి చర్యలు చేపడతాం. రైతు వాటాగా 10 శాతం చెల్లిస్తేనే ప్రక్రియ మొదలౌతుంది. ఈ దిశగా సిబ్బందిని అప్రమత్తం చేసి రైతుల్లో చైతన్యం తీసుకు వస్తున్నాం. ఈ గొప్ప పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే రైతులకు ప్రయోజనం.

– పద్మజ, ఏడీఏ, ఉరవకొండ

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం


గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తేవాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లదే అని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బళ్లారి బైపాస్‌లోని దేవాంగ కల్యాణ మండపంలో ఉరవకొండ పట్టణ, మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల శిక్షణ కార్యక్రమం వేర్వేరుగా నిర్వహించారు. ఉరవకొండ పట్టణ సచివాలయ కన్వీనర్ బళ్లారి ఆసీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉరవకొండ పట్టణంలో అభివృద్ధితో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గత మూడేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1700 కోట్లు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. పట్టణంలో 3,000 మందికి పట్టాలు అందించి వారికి పక్కా ఇళ్లు మంజురు చేయించామన్నారు. రూ.5 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు రూ.3 కోట్లతో జేజేఎం ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం యువనేత ప్రణయ్‌రెడ్డి గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల విధులు, బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ షేక్షావలి, పామిడి సలీం, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, టౌన్‌బ్యాంకు ఉపాధ్యక్షుడు చెంగలమహేశ్వర, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు

ఉరవకొండ రూరల్‌లో..

స్థానిక దేవాంగ ఫంక్షన్‌లో గృహసారథుల మండల రూరల్ కన్వీనర్ తేజోనాథ్ అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల, వలంటీర్ల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహసారథులు పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారప్రతినిధి సీపీ వీరన్న, వైస్ ఎంపీపీ నరసింహులు, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుంకన్న, మూలగిరిపల్లి ఓబన్న పాల్గొన్నారు.

క్లుప్తంగా

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్‌డీఓ ఓబుళమ్మ

కూడేరు: సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ హాజరు నమోదును ఉదయం , సాయంత్రం 3, 5 గంటలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ లేదా ఫేస్ యాప్ లేదా ఐరిస్ ద్వారా వేయాలని డీఎల్‌డీఓ ఓబుళమ్మ ఆదేశించారు. మంగళవారం ఆమె ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషాతో కలిసి మండలంలోని ఇప్పేరు, మరుట్ల, ఉదిరిపికొండ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా సచివాలయాల్లో సిబ్బంది హాజరు నమోదు, ప్రజలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఆదేశించారు. మరుట్లలో నెట్‌వర్క్ సిగ్నల్స్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు పాల్గొన్నారు.

ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

కుందుర్పి: మండల కేంద్రంలో అభయ ఫౌండేషన్ సౌజన్యంతో ఎస్‌కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఆసంస్థ వ్యవస్థాపకుడు లెనిన్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి , గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ పద్మావతమ్మ, సర్పంచ్ మారుతేశ్వరీ, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు వరం 'ఫ్యామిలీ డాక్టర్'

బొమ్మనహాళ్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిరుపేదల పాలిట వరమని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి మల్లీశ్వరి అన్నారు. మండలంలోని హరేసముద్రం గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 38 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే గర్భిణులు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. మంచానికే పరిమితమైన రోగుల ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని వైద్య సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, విజయలక్ష్మి, నవీదా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెన్నహోబిలానికి వెండి కవచాల వితరణ

ఉరవకొండ: పెన్నహోబిళం లక్ష్మీనృసింహ స్వామి ఉత్సవ మూర్తులకు వెండి కవచాలను మంగళవారం బెంగళూరుకు చెందిన భక్తుడు వితరణ చేశారు. బెంగళూరు నగరానికి చెందిన విశ్రాంత చీఫ్ జస్టిస్ శ్రీధర్‌రావు, విజయలక్ష్మి దంపతులు 2 కిలోల బరువున్న 17 భాగాల వెండి వస్తువులు అందజేశారు. ఇందులో 3 వెండి కిరీటములు, వక్షస్థలాలు, 6 హస్తాలు, 2 శంకుచక్రాలు, పాద స్థిరాలు ఉన్నాయి. వీటిని భూదేవి, శ్రీదేవి సమేత లక్ష్మీనృసింహస్వామి ఉత్సవ మూర్తుల అలంకరణకు వినియోగించనున్నారు. వెండి కవచాలను ఈఓ విజయ్‌కుమార్, ప్రధాన అర్చకుడు ద్వారకనాథచార్యులు, అర్చకుడు బాలాజీస్వామికి దాత అందించారు

యువత క్రీడల్లో రాణించాలి

బొమ్మనహాళ్: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని ఎస్ఐ శివ, వైఎస్సార్‌సీపీ నేత లోకేష్ అన్నారు. మంగళవారం గోవిందవాడ గ్రామంలో ఎన్నే రంగనాథేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి 8 జట్లు పాల్గొన్నాయి. సీనియర్స్ విభాగంలో గోవిందవాడ , శ్రీధరఘట్ట జట్ల మధ్య పోటీ జరిగింది. గోవిందవాడ జట్టు విన్నర్‌గా, శ్రీధరఘట్ట జట్టు రన్నర్‌గా నిలిచాయి. విజేత జట్టుకు రూ. 8 వేలు, రన్నర్ జట్టుకు రూ. 5 వేల నగదును వైఎస్సార్‌సీపీ నేత లోకేష్ అందజేశారు. అలాగే మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో దర్గాహొన్నూరు జట్టు గెలుపొందగా రన్నర్స్‌గా గోవిందవాడ జట్లు నిలిచాయి. విజేతలకు మంజునాథ ఫర్టిలైజర్స్ యజమాని సోమనాథ్‌గౌడ్ రూ. 10 వేలు అందజేశారు.

వృద్ధుడి మృతి

కంబదూరు: అనారోగ్యాన్ని తాళలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మారెన్న(69) మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ రాజేష్ అందించిన వివరాల మేరకు.. మండలంలోని ఎర్రబండ గ్రామానికి చెందిన వృద్ధుడు ఎరికల మారెన్న కొంత కాలంగా సోరియాసిస్ వ్యాధితో బాధపడుతుండే వాడు. పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్యా వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గత శనివారం పొలంలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. బంధువులు అతడిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వైభవంగా మద్దానేశ్వర స్వామి రథోత్సవం



భక్త జనసందోహం మధ్య సాగుతున్న రథోత్సవం, పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో మద్దానేశ్వరస్వామి రథోత్సవం అశేష భక్తజన సందోహం మధ్య మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై రథోత్సవాన్ని తిలకించారు. ఉత్సవానికి పరిసర ప్రాంతాల నుంచే కాక కర్ణాటక నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి, కమిటీ అధ్యక్షుడు బసవరాజు, అన్నదాన కమిటీ అధ్యక్షుడు జయణ్ణ, సర్పంచ్ దురుగమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. రథోత్సవం అనంతరం 10 రోజుల పాటు పశువుల జాతర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కోలాటం వేస్తున్న బృందానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రూ.5వేలను ప్రోత్సాహకంగా అందజేశారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సోదరుడు, అలాగే రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారు ఆలయంలో పూజలకు, రథోత్సవానికి దూరంగా ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విద్యావతి, గుమ్మఘట్ట జెడ్పీటీసీ మహేష్ , బోర్‌వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, ఉడేగోళం ఎంపీటీసీ లక్ష్మి, ధరణేష్, మహానంది, చంద్రశేఖర్ (అప్పాజి) కొండాపురం సొసైటీ అధ్యక్షులు భీమన్న, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాగా రథోత్సవంపై ఉన్న పతాకాన్ని 74 ఉడేగోళం గ్రామానికి చెందిన మారెమ్మ ఆలయ పూజారి మారెన్న రూ.30,116కు వేలంలో దక్కిచుకున్నారు. రూరల్ సీఐ యుగంధర్, వివిధ మండలాల ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాలవా.. నోరు అదుపులో పెట్టుకో


మాట్లాడుతున్న నాయకులు

రాయదుర్గం: దోపిడీకి చిరునామాగా నిలిచిన నీవు..? అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విప్ కాపు రామచంద్రారెడ్డిని నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ విరుచుకుపడ్డాడు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కాలవా.. ఖబడ్దార్. నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. నీ ఐదేళ్ల కాలంలో ఓ పచ్చ పత్రికలోనే మంత్రి ఇలాకాలో.. కంత్రీలా కులాసా అంటూ పెద్ద అక్షరాలతో అచ్చేశారంటే నీ దోపిడీ ఎంటో ప్రత్యేకంగా మళ్లీ చెప్పనక్కర్లేదని గుర్తుచేశారు. జనం నుంచి జగన్‌ను రాయదుర్గం నుంచి కాపును దూరం చేయడం సాధ్యం కాదన్నారు. చంద్రబాబు పబ్లిసిటీ కోసం అమాయక ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయని మండిపడ్డారు. లోకేష్ పాదయాత్రకు జనం స్పందన కరువైందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారన్నారు. 175కు 175 సీట్లు గెలవడమే తమ నాయకుడి లక్ష్యమన్నారు. నిన్న ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితే ఇందుకు నిదర్శనమన్నారు. సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సింగాడి జగదీష్, తొండే వెంకటేశులు, మంంజు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

కళ్యాణదుర్గం: స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ శేషయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగు భాషను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు ఎం .పరమేష్, వై.అంజినరెడ్డి, కంప్యూటర్ అధ్యాపకులు ఎం.సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘురామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ , అధ్యాపకులు నారాయణ, కిరణ్, ఫరీసా, గురుమూర్తి, రామకృష్ణ, బాబు, దేవదాస్, శ్రీనివాస్ యాదవ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని వెంకటాద్రిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ అధ్యక్షతన మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలుగు పండితుడు కొత్తపల్లి సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం కమిటీ

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ప్రకటించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం ఉరవకొండ నియోజకవర్గంలో ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక దేవాంగ ఫంక్షన్ హాలులో గృహసారథుల సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రత్యేక కమిటీ ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందన్నారు. కమిటీలో ఎంపీపీ చంద్రమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, బుక్కిట్ల కృష్ణమూర్తి, హెచ్.ఎర్రిస్వామి, కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, వీరన్నయాదవ్, ముండాసు ఓబుశేసులు ఉంటారన్నారు. అలాగే బుధవారం అనంతపురంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాజీ ఎమ్మెల్యేకు సత్కారం

స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని ఘనంగా సత్కరించారు. వడ్డెర సంఘం నాయకులు భీమేష్‌బాబు, ఆంజినేయులు, గోవిందురాజులు, మల్లికార్జున, హంపయ్య తదితరుల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీలుగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి, ఇందులో రెండు ఎమ్మెల్సీ స్థానాలు (గుంటూరుకు చెందిన యేసురత్నం, కైకలూరుకు చెందిన వెంకటరమణ) వడ్డెర్ల కులానికి కేటాయించడం హర్షణీయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం నాయకులు ఎర్రిస్వామి, మోహన్, బాలాజీ, వెంకటేష్, బాలకృష్ణ, భీమలింగ, నాగరాజు, లాలుస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం


మాట్లాడుతున్న గౌని ఉపేంద్రారెడ్డి

రాయదుర్గం: రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, అభ్యర్థి సోదరుడు వెన్నపూస సంజీవరెడ్డి కోరారు. పట్టణంలోని ఉపేంద్రారెడ్డి స్వగృహం వద్ద పార్టీ ముఖ్యనాయకులతో కలసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రచారానికి పదును పెట్టాలన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజంయలో కీలక భూమిక పోషించాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను సందర్శించి ఉద్యోగుల ఓటును అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు రవీంద్రారెడ్డి కి మాత్రమే వేసి గెలిపించాలన్నారు. పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన


ఉచిత వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


రోగులకు అందుతున్న వైద్యసేవలను తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

వజ్రకరూరు: మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం శాంతిరామ్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో కంటి, గుండె, మో కాలు, భుజం, మెడిమ సమస్యలపై ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియో జకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన జెడ్పీటీసీ సభ్యురాలు తేజేశ్వరి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వశికేరి రమేష్ కృషి అభినందనీయమన్నారు. వైద్య శిబిరానికి సుమారు 350 మంది రోగులు హాజరుకాగా 90 మందికి కంటి శస్త్ర చికిత్స, 10 మందికి గుండె శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, నాయకులు హనుమంతరెడ్డి, మల్లికార్జున, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, సురేంద్ర, కురుబ లక్ష్మ య్య, సుంకులమ్మ, కమలమ్మ, ప్రధాన కార్యదర్శి రాచన్న గౌడ్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, శాంతిరామ్ ఆసుపత్రి వైద్యులు సురేష్ బాబు, నాగన్న, జయరామ్ పాల్గొన్నారు.

యూనిఫాం తప్పనిసరి

శెట్టూరు: గ్రామ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి సూచించారు. మంగళవారం బచ్చేహళ్లి, కైరేవు–2 గ్రామ సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సర్వే, హౌస్ ట్యాక్స్ పురోగతిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'హమాలీ చార్జీలు మినహాయించండి'

ఉరవకొండ: ఉరవకొండ స్టాక్ పాయింట్ నుంచి రేషన్ డిపోలకు వచ్చే సరుకులను దిగుమతి చార్జీల భారం లేకుండా ప్రభుత్వం ఆదేశించిన విధంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలని మంగళవారం మండల డీలర్ల సంఘం నాయకులు సీఎస్‌డీటీ రమేష్‌బాబుకు వినతి పత్రం అందించారు. డీలర్ల సంఘం నాయకులు బండయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

25న బహిరంగ వేలం

కూడేరు: మండల కేంద్రం కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా సామాగ్రి విక్రయ దుకాణం ఏర్పాటుకు ఈ నెల 25న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.బాబు మంగళవారం తెలిపారు. ఒక ఏడాది మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొను వారు రూ.3వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

పాడి రైతులకు అవగాహన

బ్రహ్మసముద్రం: మండలంలోని మామడూరులో మంగళవారం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ లేగదూడల యాజమాన్య పద్ధతులు, పోషణ, లింగ నిర్ధారణ గురించి పాడి రైతులకు వివరించారు. అలాగే పశుపోషణకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పశువుల గర్భకోశ వ్యాధికి చికిత్సలు అందజేసి మందులు పంపిణీ చేశారు. అంతకుముందు లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీఏ డాక్టర్ వినోద్, మండల పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి, సిబ్బంది గోవిందరాజులు, రామచంద్రప్ప, గురుబాబు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపు ఏర్పాటు

కూడేరు: మండలంలోని కొర్రకోడులో దనిష్ ముస్లిం ఎయిడ్ వాటర్ వెల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేతి పంపు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చారు. నీటి సమస్యపై ప్రజలు ఆ ప్రాజెక్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.లక్ష వెచ్చించి బోరు వేయించి, చేతి పంపును ఏర్పాటు చేశారు. మంగళవారం సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ చేతి పంపును ప్రారంభించారు. నీటి సమస్యను తీర్చినందుకు ప్రజలు ఆ ప్రాజెక్ట్ ప్రతినిధులకు ధన్యావాదాలు తెలిపారు. ఆ ప్రాజెక్ట్ ప్రతినిధి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైభవంగా పాలనాయక జాతర


స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండలంలోని శ్రీమజ్జనపల్లిలో పాలనాయక జాతర వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వెండిపల్లకి ఉత్సవం, ఆవుల జాతర, రాత్రికి ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి లక్ష్యాన్ని పూర్తిచేయాలి

వజ్రకరూరు: ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాల్లో లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలు, ఉగాది నాటికి పూ ర్తి చేయాల్సిన లక్ష్యం తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. వారు మాట్లా డుతూ పేదల సొంతింటి కల నేరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలతోపాటు మౌలిక సదుయాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బెళుగుప్ప: మండలంలోని అంకంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను కళ్యాణదుర్గం సీడీపీఓ లక్ష్మీప్రసన్న మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏరియా సూపర్‌వైజర్ కాసీంబీ, పోలీస్ మారుతి కుమారి , అంగన్‌వాడీ వర్కర్లు ఈశ్వరమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

నివాళి

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పాళ్యంశంకర్‌రెడ్డి తల్లి పాళ్యం తులసమ్మ(78) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి రాగులపాడుకు చేరుకుని మృతురాలు తులసమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు భీమిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యద ర్శి కాకర్ల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

బెళుగుప్ప: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ యాదవేంద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలాభివృద్ధి ప్రధాన అంశంగా నిర్వహించే సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సహకార సంఘాల అధ్యక్షులు, సలహా సంఘాల చైర్మన్లు హాజరు కావాలన్నారు.